## భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా ఇనుమడింపజేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ : డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల




పాల్వంచ (తెలంగాణ వాణి) రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ధ్యేయం కావాలని కొత్వాల పేర్కొన్నారు. టెక్నాలజీ రంగం లో భారతదేశ ఖ్యాతిని అంతర్జాతీయంగా దేశ విదేశాల్లో చాటిచెప్పిన మహానాయకుడు రాజీవ్ గాంధీ అని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం కొత్వాల నాయకత్వం లో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భారతదేశ సాంకేతికతకు ఆధునిక పునాదులు వేసి, దేశంలోనే అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చిన ఘనుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన నేత రాజీవ్ గాంధీలి అని అన్నారు. ఆయన కుమారుడు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ భాస్కర్ రావు, కాంగ్రెస్ నాయకులు ఎస్.ఐ. జలీల్,మహిపతి రాములింగం, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, నూకల రంగారావు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, సాదం రామకృష్ణ, వై. వెంకటేశ్వరరావు, దారా చిరంజీవి, కాపర్తి వెంకటాచారి, బాలినేని నాగేశ్వరరావు, ఎస్.వి.ఆర్.కె. ఆచార్యులు, కటుకూరి శేఖర్, గంధం నరసింహారావు, మస్నా శ్రీనివాస రావు, సామా వెంకటరెడ్డి, చౌగాని పాపారావు, బూసి శ్రీను, లక్ష్మణ్, ఓలపల్లి రాంబాబు, లింగ్యా, షేక్ బాషా,బ్యాంక్ చారి,డిష్ నాగేశ్వరరావు, బోగిని సందీప్, ఎలకా నాగేశ్వర రావు, మార్కెట్ కమిటీ నాయకులు శివ,సందు ప్రభాకర్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ నాంది

### ఆయన ఆశయాల సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలి: తోట దేవి ప్రసన్న



**కొత్తగూడెం, ఆగస్టు 20 (తెలంగాణ వాణి):** భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కొత్తగూడెం విద్యానగర్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవి ప్రసన్న మాట్లాడుతూ.. దేశ అభివృద్ధికి శాస్త్ర, సాంకేతిక రంగాలను అనుసంధానం చేసి ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని అన్నారు. 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చీకటి కార్తీక్, కాంగ్రెస్ నాయకులు వై. శ్రీనివాస్ రెడ్డి, ఎం. పెద్దబాబు, పైడా రాజేంద్రప్రసాద్, లోశెట్టి నాగార్జున, జల్లి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల పనులు వేగంగా పూర్తి చేయాలి

**అచ్చంపేట, ఆగస్టు 20( తెలంగాణ వాణి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. గురువారం వంగూరు, పోల్కంపల్లి గ్రామాల్లో నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఆమోదించిన మ్యాప్, డిజైన్ ప్రకారం పనులు చేపట్టాలని, నిర్మాణ సామగ్రి నాణ్యతలో రాజీ పడొద్దని సూచించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఓ రమేష్‌కుమార్, ఇంజినీరింగ్ అధికారులు, తహసీల్దార్ మురళీమోహన్ పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి : టీపీసీసీ సభ్యులు జె.బి. శౌరి




**కొత్తగూడెం, ఆగస్టు 20 (తెలంగాణ వాణి)** మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కొత్తగూడెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ సభ్యులు జె.బి. శౌరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జె.బి. శౌరి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక, సాంకేతిక భారతంగా తీర్చిదిద్దేందుకు దూరదృష్టితో పనిచేసిన మహానేత అని కొనియాడారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు కంప్యూటర్, సమాచార సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులు నేటి భారత ప్రగతికి ఎంతగానో దోహదపడ్డాయని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, ఆలోచనలు నేటి యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే రాజీవ్ గాంధీకి అందించే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం టౌన్ కన్వీనర్ ఎం.డి. గౌస్ మోహినుద్దీన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు సురేష్ అజ్మీర, మైనారిటీ సెల్ సభ్యుడు ఆరిఫ్ ఖాన్, యువజన కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షుడు ఉస్మాన్ అలీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేష్, నిరంజన్, సమ్మయ్య, కోటిరెడ్డి, దేవేందర్‌రావు, ఎం.డి. అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీల మనోభావాలు దెబ్బతీసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీకి లంబాడి హక్కుల పోరాట సమితి ఫిర్యాదు



కొత్తగూడెం, ఆగస్టు 20 (తెలంగాణ వాణి): లంబాడీల మనోభావాలు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, వారి సంస్కృతి, పండుగలు, ఆధ్యాత్మిక గురువులను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు బుధవారం ఫిర్యాదు అందజేశారు. సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది రమేష్ నాయక్ బాణోత్ మాట్లాడుతూ.. ఈ నెల 9న కొత్తగూడెం ప్రకాశం మైదానంలో జరిగిన ఆదివాసీ దినోత్సవ సాంస్కృతిక సభలో కొందరు లంబాడీల సంస్కృతి, పండుగలను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అలాగే హథీరాం బావాజీపై కూడా అవహేళనగా మాట్లాడటం తమ మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు గిరిజన ప్రాంతాల్లో సామాజిక ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉన్నందున, సంబంధిత వ్యక్తులపై విచారణ జరిపి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షులు భూక్య మంగీలాల్ నాయక్, జిల్లా ప్రెసిడెంట్ మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బోడ కృష్ణ నాయక్, కార్యదర్శి నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు తీర్పుతో రాజకీయ కుట్రలకు చెక్

## రేగా కాంతారావుకు అనుకూలంగా తీర్పుపై బీఆర్ఎస్ శ్రేణుల హర్షం




**కొత్తగూడెం, ఆగస్టు 20 (తెలంగాణ వాణి)** బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మాజీ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నమోదైన కేసులో హైకోర్టు క్వాష్ పిటిషన్‌ను అనుమతిస్తూ అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గురువారం కొత్తగూడెంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రేగా కాంతారావు రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొందరు రాజకీయ కుట్రలో భాగంగా అక్రమ కేసు నమోదు చేయించారని ఆరోపించారు. గిరిజన నాయకుడిగా ప్రజల్లో ఆదరణ పొందుతున్న ఆయనను అడ్డుకునేందుకు తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. "పద్మవ్యూహాన్ని ఛేదించిన అర్జునుడిలా రేగా కాంతారావు న్యాయపోరాటం చేశారు. హైకోర్టు తీర్పుతో నిజం వెలుగులోకి వచ్చిందని నాయకులు అన్నారు. న్యాయం గెలిచిందని, రాజకీయ కుట్రలు, తప్పుడు ఆరోపణలు సత్యాన్ని ఎన్నాళ్లూ దాచలేవని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలపరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు సంకుబాపన అనుదీప్, కొట్టి వెంకటేశ్వరరావు, మంతపురి రాజు గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, ముత్యాల రాజేష్, సింధు తపస్వి, సర్పంచ్ రతన్ నాయక్, రంగరాజు రాజేష్, సురేష్, అన్వర్, మోహన్, మాదాసు పద్మ, డి.కొండ సునీత, మందుల జయరాజు, చల్తి రవి, గుమ్మడి సాగర్, రామంజి శ్రీనివాస్, షమ్మీ, వరప్రసాద్, రాధాకృష్ణ, మున్నా, సలిగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా విజయ్ నియామకం

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజయ్ ని సన్మానించిన మండల కమిటీ, నాయకులు.



తల్లాడ,ఆగస్టు 20 (తెలంగాణ వాణి): తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొత్తపల్లి విజయ్ ని మండల కమిటీ నియామకం చేసింది.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జన్మదినం సందర్భంగా విజయ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అభివృద్ధిని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆశీస్సులతో తల్లాడ మండలంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మండల కమిటీ, నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ కి సేవలందిస్తానని, అందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. ఈ సందర్భంగా తల్లాడ మండలంలోని జిల్లా కమిటీ, మండల కమిటీ ముఖ్య నాయకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, నున్న శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసి ఎం ప్రసాద్, కంచపోగు వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, కల్లూరు టౌన్ ఇంచార్జ్ కోసూరు వెంకటేశ్వరరావు (కె.వి),జిల్లా కార్యదర్శి మర్సకట్ల బాబురావు, హెచ్చి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రి నరసింహారావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ , కోదూరు రాము,హరీష్ రెడ్డి, తాళ్ల వెంకటి , మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజాపాలనలో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే



**అశ్వారావుపేట ఆగస్టు 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)** అశ్వారావుపేట నియోజకవ ర్గం దమ్మపేట మండలం గండు గులపల్లిలోని నివాస క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపే టశాసనసభ్యులుజారెఆది నా రాయణ ప్రజాపాలన కార్యక్ర మాన్ని నిర్వహించారు నియోజ కవర్గంలోని వివిధ మండలాల గ్రామాల నుంచి వచ్చిన ప్రజల ను ఎమ్మెల్యే స్వయంగా కలిసి వారిసమస్యలనుఅడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యే కు వినతిపత్రాలు సమర్పించా రువ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల్లో నెలకొన్న మౌలిక వస తులురహదారులు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, ప్రభుత్వ పథ కాలుఇళ్ల నిర్మాణం, భూముల కు సంబంధించిన సమస్యలు తదితర అంశాలను ప్రజలు ఎ మ్మెల్యేదృష్టికితీసుకువచ్చా రు. ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించినఎమ్మెల్యేజారె ఆది నారాయణ ప్రతి సమస్యను ఓ పికగావినిసంబంధిత అధికారు లతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రజ లు ఎదుర్కొంటున్న సమస్యల నుపరిశీలించినిబంధనల మేర కు సాధ్యమైనంత త్వరగా పరి ష్కరించాలనిఅధికారులకు సూ చించారుప్రజలు కార్యాలయాల చుట్టూతిరగకుండావారి సమ స్యలకుసత్వరపరిష్కారం లభిం చేలాఅధికారులుచొరవ చూపా లనిఆదేశించారు ప్రజాపాలన కార్యక్రమాల ద్వారా ప్రజలకు నేరుగా అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకోవ డం వాటిని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప రిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొ న్నారునియోజకవర్గ ప్రజలు త మ సమస్యలను నిరభ్యంతరం గా తన దృష్టికి తీసుకురావచ్చు ని అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకుకృషి చేస్తాన నితెలిపారుప్రజలనుంచివ చ్చి నవినతులనుసంబంధిత శాఖ లవారీగా పరిశీలించి పెండింగ్ లో ఉన్నసమస్యలను త్వరితగ తిన పరిష్కరించేలా చర్యలు తీ సుకోవాలనిఎమ్మెల్యే అధికారు లకుసూచించారుప్రభుత్వం అ మలు చేస్తున్న సంక్షేమ అభివృ ద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధు లు అధికారులు సమన్వయం తో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారుఎమ్మెల్యేనునేరుగా కలిసితమసమస్యలను వివరిం చే అవకాశం కల్పించినందుకు పలువురు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల మధ్యకు వెళ్లి వారిసమస్యలను తెలుసు కునిఅధికారులతో నేరుగా మా ట్లాడి పరిష్కారానికి చర్యలు తీ సుకోవడంపట్లవారుఎమ్మెల్యేకు కృతజ్ఞతలుతెలిపారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొని తమ సమస్యలను వినతిపత్రాలరూపంలో అందజే శారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమ స్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు.

## మహిళా శక్తికి బీజేపీ పెద్దపీట.. జిల్లా మహిళా మోర్చా కమిటీ ప్రకటన

### జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సముద్రాల గాయత్రి

### 26 మందితో నూతన కమిటీ నియామకం

### మహిళా సమస్యలపై పోరాటానికి సిద్ధం: గాయత్రి



**కొత్తగూడెం, ఆగస్టు 20 (తెలంగాణ వాణి)** భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా మోర్చా నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించారు. కొత్తగూడెంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా సముద్రాల గాయత్రిని నియమించారు. ఆమె ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. కమిటీ ఉపాధ్యక్షులుగా కేతిని సావిత్రి, బానోత్ గంగ, అట్రం మమత, గరిక లక్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా జల్ల స్వప్న, మువ్వ అపర్ణలను నియమించారు. కార్యదర్శులుగా ధారావత్ పార్వతి, అడప వెంకటమణి, బట్టు సంధ్య, ఉయిక తులసి, కోశాధికారిగా



భీమల్ సునీత, ఆఫీస్ సెక్రటరీలుగా భుఖ్యా ఆశ, కొల్లె అనితలను ఎంపిక చేశారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా పల్లపు శిరీష, 'మన్ కీ బాత్' కన్వీనర్‌గా బండారి రాజేశ్వరి, ఐటీ కన్వీనర్‌గా పోలే మనస్విని, అధికార ప్రతినిధిగా భోగ లక్ష్మిని నియమించారు. కార్యవర్గ సభ్యులుగా తాండ్ర కుసుమ భవాని, ఏసు మని, ధారావత్ భారతి, ధారావత్ విష్ణుప్రియ, పుట్ట వెంకటరమణ, పర్సగాని నాగమణి, పర్సగాని శ్రావణి, రావుల పద్మ, పుట్టి సుజాత తదితరులను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులందరూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళా శక్తిని మరింత బలోపేతం



చేస్తూ మహిళల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, వివక్షకు వ్యతిరేకంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని గాయత్రి పేర్కొన్నారు. పార్టీ మహిళలకు కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## ఆగస్టు 24 నుంచి నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి

### ప్రజలు తమ అర్జీలను నూతన ఐడీఓసీ కార్యాలయంలో అందజేయాలి :జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**ములుగు,ఆగస్టు20(తెలంగాణ వాణి)** ;ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఆగస్టు 24వ తేదీ నుంచి నూతనంగా ప్రారంభించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ), ములుగులో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఆగస్టు 24వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎడమ వైపున ఉన్న సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు వివిధ ప్రభుత్వ శాఖల సేవలను ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ములుగు గట్టమ్మ సమీపంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన అత్యాధునిక సౌకర్యాలతో నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని నిర్మించినట్లు పేర్కొన్నారు. వివిధ జిల్లా స్థాయి శాఖల కార్యాలయాలను ఒకేచోట ఏర్పాటు చేయడంతో ప్రజలు తమ పనుల కోసం వేర్వేరు ప్రాంతాల్లోని కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సులభంగా ప్రభుత్వ సేవలు పొందే అవకాశం కలిగిందన్నారు. విశాలమైన కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, ప్రజలకు అనుకూలమైన వసతులతో నూతన కలెక్టరేట్‌ను జిల్లా పరిపాలనకు కేంద్రబిందువుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ఈ నెల 16వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**అచ్చంపేట ఆగస్టు 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)** అచ్చంపేట మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను కాల యాపన చేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ అచ్చంపేట తాలూకా సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మురళికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ.. సీడీఎంఏ కమిషనర్ జారీ చేసిన సర్క్యులర్‌ను మున్సిపాలిటీ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. కార్మికులకు వారాంతపు సెలవులు, నెలసరి సెలవులు, క్యాజువల్ సెలవులు, వార్షిక సెలవులతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలను పెంచడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల సంక్షేమం బాగుంటేనే నగరం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ మురళి సానుకూలంగా స్పందించి, నిబంధనల ప్రకారం సౌకర్యాలు, సెలవులు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మాడుగుల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్రా తిరుపతమ్మ, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**టేకులపల్లి:తెలంగాణవాణి,ఆగస్టు20** భారతదేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దార్శనిక నాయకుడు, యువతకు స్ఫూర్తిప్రదాత,ఆధునిక భారత నిర్మాణానికి విశేష కృషి చేసిన భారతరత్న,మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం టేకులపల్లి బోడు క్రాస్ రోడ్డు సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి,సాంకేతిక రంగ పురోగతికి,యువత అభ్యున్నతికి చేసిన విశేష కృషిని స్మరించుకున్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్,ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యానాయక్,పోశాలు,బానోత్ భద్రు, కృష్ణార్జునరావు, లక్ష్మయ్య, ముచ్చా సుధాకర్, వెంకన్న, అఫ్రోజ్, కోరం హనుమంతు, సైదులు, వినయ్, లవకుమార్, ఉమేష్ ,శేఖర్ ,హచ్చు, ఖానా ,నిశాంత్, శ్యామ్ ,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలు స్ఫూర్తిదాయకం

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**దమ్మపేట ఆగస్టు 20 (తెలంగాణ వాణి ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం గండుగులపల్లి నివాస క్యాంప్ కార్యాలయంలో మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ఆధునిక భారతావనికి దిశానిర్దేశం చేసిన దార్శనిక నాయకుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని కొనియాడారు . దేశాన్ని ఆధునికత వైపు తీసుకెళ్లడంలో ఆయన చూపిన దూరదృష్టి తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. ప్రత్యే కంగా దేశంలో ఐటీ టెలికాం సాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ బలమైన పునాదులు వేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువతకు సాంకేతిక విద్యను చేరువ చేయడంతో పాటు కంప్యూ టర్ పరిజ్ఞానం ఆధునిక సాంకేతికతను దేశ అభివృద్ధిలో భాగం చేయడానికి ఆయన చేసిన కృ షి ఎంతో గొప్పదన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలో ఐటీ రంగంలో అగ్రగామిగా ఎదగడానికి రాజీవ్ గాంధీవేసిన పునాదులు ఎంతో దోహదపడ్డాయన్నారు. యువతకు నూతన అవకాశాలు కల్పించడం విద్యా మరియుసాంకేతికరంగాల్లో మా ర్పులు తీసుకురావడం దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించా లనేలక్ష్యంతో రాజీవ్ గాంధీ పని చేశారని జారె ఆదినారాయణ తెలిపారుఆయన ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి కూడా మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు దేశ సమగ్రత ఐక్య త, ప్రజాస్వామ్య పరిరక్షణ కో సం రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పేర్కొ న్నారు.దేశంకోసంతన ప్రాణాల ను సైతంత్యాగంచేసిన మహానే తగారాజీవ్ గాంధీభారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలి చిపోయారనితెలిపారు.ఆయన త్యాగాన్ని, దేశం కోసం చేసిన సే వలను స్మరించుకోవడం ప్రతి ఒ క్కరి బాధ్యత అన్నారు రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణం గా కాంగ్రెస్పార్టీ ప్రజా సంక్షే మం, దేశఅభివృద్ధిసామాజిక న్యా యం కోసం నిరంతరం కృషి చే స్తోందని ఎమ్మెల్యే జారె ఆదినా రాయణ అన్నారు. యువత విద్యార్థులు రాజీవ్ గాంధీ జీవితా న్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములుకా వా లని పిలుపునిచ్చారు.ఈసంద ర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘన ని వాళులుఅర్పించారుకార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లుసర్పంచులు ఉపసర్పంచు లు, గ్రామశాఖఅధ్యక్షులు వివి ధ విభాగాల సంఘాల నాయకు లుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అ భిమానులు, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న ముప్పనపల్లి గ్రామం

### నిర్లక్ష్యంతో ఉన్న గ్రామ అధికారులు

**గుంతలు.. దోమల బెడద.. వాటితోపాటు కేజీబీవీ సెప్టిక్ ట్యాంకుల దుర్వాసన..**

**కన్నాయిగూడెం,ఆగస్టు20(తెలంగాణ వాణి)** :ములుగు జిల్లా కన్నాయిగూడెం ముప్పనపల్లి గ్రామంలో సమస్యలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఒకవైపు మిషన్ భగీరథ లీకేజీ పనులు పూర్తయినా రహదారి పక్కన తవ్విన గుంతను పూడ్చకపోవడంతో ప్రమాదం పొంచి ఉండగా మరోవైపు దోమల బెడదతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా కేజీబీవీ పరిసరాల్లోని సెప్టిక్ ట్యాంకుల నుంచి వస్తున్న దుర్వాసన కూడా స్థానికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది.

### కేజీబీవీ సెప్టిక్ ట్యాంకుల దుర్వాసన

ముప్పనపల్లిలోని కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) పరిసర ప్రాంతాల్లో సెప్టిక్ ట్యాంకుల నుంచి దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా గాలి వీచే సమయంలో దుర్వాసన మరింత వ్యాపిస్తుండటంతో సమీప ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోతున్నారు. పాఠశాలలో విద్యార్థినులు ఉండే నేపథ్యంలో పరిసరాల్లో పారిశుధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు. సెప్టిక్ ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశీలించి, అవసరమైతే శుభ్రం చేయడంతో పాటు దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

### సమస్యలపై అధికారులు స్పందించాలి

ఒకే గ్రామంలో రహదారి పక్కన ప్రమాదకరంగా మారిన గుంత, పెరుగుతున్న దోమల బెడద, బ్లీచింగ్ పౌడర్ వినియోగం లేకపోవడం, ఇప్పుడు కేజీబీవీ సెప్టిక్ ట్యాంకుల దుర్వాసన వంటి సమస్యలు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, విద్యార్థినుల భద్రతకు సంబంధించిన అంశాలను అధికారులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ముప్పనపల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టి, సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు."సమస్యలు కనిపిస్తున్నా అధికారులు స్పందించకపోతే.. ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?" అంటూ ముప్పనపల్లి గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు...

# గోల్యా తండాలో నిక్షయ్ శిబిర్



**టేకులపల్లి:తెలంగాణవాణి,ఆగస్టు20** టేకులపల్లి గోల్యా తండా పంచాయతీలో గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిక్షయ్ శిబిర్ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి(టీబీ)లక్షణాలు,నివారణ,చికిత్స, టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అనే అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా రెండు వారాలకు పైగా దగ్గు,జ్వరం,బరువు తగ్గడం,రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.శిబిరంలో టీబీ అనుమానిత వ్యక్తులను గుర్తించి వారి నుంచి కఫం(తెమడ)నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు.అదేవిధంగా అనుమానిత వ్యక్తులకు ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ,టీబీని సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,భారత్‌లో క్షయ వ్యాధిని అంతం చేయడానికి ప్రజలు టీబీపై అవగాహన పెంచుకుని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు.టీబీ లక్షణాలు ఉన్నవారు ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని,టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు.టీబీని గుర్తిద్దాం-పరీక్షిద్దాం-చికిత్స అందిద్దాం-టీబీ రహిత భారత సమాజాన్ని నిర్మిద్దాం అనే సందేశంతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లకావత్ నాకా,పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ,ఆరోగ్య విస్తరణ అధికారి బట్టు పున్నమయ్య,ఇల్లందు డివిజన్ క్షయ నివారణ అధికారి శంకర్,ఎక్స్‌రే టెక్నీషియన్ శ్రీనివాస్,పబ్లిక్ కమ్యూనిటీ మొబిలైజర్ కిరణ్,పంచాయతీ కార్యదర్శి పుష్ప రాజ్,వైద్య సిబ్బంది సులోచన,చంద్రకళ,అంగన్వాడీ టీచర్లు రాయల ఇందిర,పద్మ,అశ్విని,ఆశా కార్యకర్తలు మజహరి,అరుణ,నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ములుగు ప్రభుత్వ వైద్య కళాశాలలో 47 అధ్యాపక పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.

## డా. జి. స్వర్ణ కుమారి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్.

**ములుగు,ఆగస్టు20(తెలంగాణ వాణి)**:ములుగు ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. స్వర్ణ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రొఫెసర్--5, అసోసియేట్ ప్రొఫెసర్--17, అసిస్టెంట్ ప్రొఫెసర్--25 చొప్పున మొత్తం 47 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను 2027 మార్చి 31 వరకు లేదా అవసరం మేరకు ఒప్పంద ప్రాతిపదికన నియమించనున్నట్లు పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 24వ తేదీ ఉదయం 11 గంటల నుంచి సెప్టెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు సెప్టెంబర్ 10వ తేదీన వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పోస్టుల వారీగా అర్హతలు, ఇతర నిబంధనలు, దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం. https://gmc-mulugu.org వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రిన్సిపాల్ డా. జి. స్వర్ణ కుమారి సూచించారు.